


## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాలీపోస్టర్ విడుదల చేస్తున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**వికారాబాద్ సెప్టెంబరు 11, ప్రభాతవార్త;**

మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసం సందర్భంగా ప్రతి గర్భిణీ పౌష్టికాహారం తీసుకోవాలని, బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రత్యేక శ్రద్ధతో పోషకాహారము అందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో పోషణ మాసం పై ఇంటింటా పోషణ సంబరాలు - పోషణకు ఐదు సూత్రాలు అను పోస్టర్‌ను సంబంధిత శాఖ అధికారులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. నెల రోజుల పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి సరైన పోషణ, పోషకాహారము, త్రాగునీరు, పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ప్రతి ఇళ్ళు,బడి,పల్లె, పట్టణం సరైన పోషణ నినాదాలతో మారు మ్రోగేలా చెయ్యాలని, జన చైత్యన్యం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని ప్రతి తల్లికి బిడ్డకు సరైన పోషణతో పాటు మంచి ఆరోగ్యం ఉండాలని అన్నారు.గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారి కాన్పులు అయ్యేవరకు పర్యవేక్షణ సాగిస్తూ పౌష్టికాహారం అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కేతావత్ లలితా కుమారి మాట్లాడుతూ, పోషణ మాసం సెప్టెంబర్ మొదటి వారం ఎంచి నెలాఖరు వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 5 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో (కొడంగల్, మర్పల్లి, పరిగి, తాండూరు, వికారాబాద్) నందు 1107 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని మొత్తం ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గర్భిణీలు,7007, బాలింతలు,3896, జీరో టు మూడు సంవత్సరాల పిల్లలు,34586, మూడు ఎండి ఆరు సంవత్సరాల పిల్లల సంఖ్య,21596 లబ్ధి పొందుతున్నారని 'పోషణ్ అభియాన్' కార్యక్రమం ద్వారా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని. రక్తహీనతను నివారించడానికి ఇనుము అధికంగా ఉండే ఆహారాన్ని అంటే పప్పులు, ఆకుపచ్చ పాలకూర, పండ్లు, పాలు, పెరుగు, పన్నీర్ మరియు మాంసాహారులైతే గుడ్లు, మాంసం మరియు చేపలు తినాలని,నిమ్మకాయ, ఉసిరికాయ, జామకాయ మరియు ఇతర పుల్లటి పదార్థాలను తీసుకోవటం వల్ల శరీరంలోకి ఇనుము బాగా వస్తుందని, విరోచనాలనునివారించడానికి వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటిలో పరిశుభ్రత,ఆహారంలో పరిశుభ్రత పాటించాలని, సురక్షితమైన తాగునీరు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసి స్టెంట్ ట్రైన్ కలెక్టర్ నారాయన్ అమిత్, డిఆర్డిఓ కృష్ణన్, డిపిఓ తరుణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొర్రెముల సర్పంచ్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

మండలంలోని కొర్రెముల పంచాయతీ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న భవన నిర్మాణదారులతో కుమ్మక్కైన సర్పంచ్ పంచాయతీ ఆదాయానికి గండికొడుతున్నాడని సదరు సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పంచాయతీ వార్డు సభ్యులు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 14 శాతం నిధులు పంచాయతీకి కేటాయించి అనుమతులు ఇప్పిస్తానని దాదాపు 20 ఇండ్ల యాజమానులతో కుమ్మక్కై ఒక్కొక్కరి వద్ద నుండి రెండు లక్షల రూపాయలు వసూలు చేశాడని సభ్యులు సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్‌పై ఆరోపణలు చేసినట్లు తెలిపారు. ఇదేమిటని ప్రశ్నించిన సభ్యులను సర్పంచ్ అవమానపరిచేవిధంగా హేళనచేసి మాట్లాడుతున్నాడని సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. పంచాయతి విధులు సక్రమంగి నిర్వర్తించకుండా అవినీతికి పాల్పడుతున్న సదరు సర్పంచ్‌పై చర్యలు గైకొనాలని ఫిర్యాదు చేసిన సభ్యుల్లో యెరుకల దుర్గారాజు గౌడ్, గుమ్మడి బాస్కర్, ఈశ్వరి, భార్గవి, జి.లక్ష్మి తదితరులు ఉన్నారు.

# దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ అభివృద్ధి

**- మంత్రి మల్లారెడ్డి**

**-పోచారం మున్సిపల్‌లో ఒక కోటీ 17 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**

దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోని మున్సిపాల్టిలు, గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో సోమవారం మంత్రి మల్లారెడ్డి సుడిగాలి పర్యటన చేసి దాదాపు ఒక కోటీ 17 లక్షల నిధులతో పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పాల్గొని మాట్లాడుతూ ప్రజల మౌళిక సదుపాయల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత తొమ్మిదేండ్లుగా సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. పోచారం మున్సిపల్ రెండో వార్డులో దాదాపు 20 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి భూమిపూజ, మూడో వార్డులో ఇతర పార్టీలకు చెందిన వంద మంది కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఇదే వార్డులో దాదాపు ఐదు లక్షల అంచనా బడ్జెట్‌తో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ, 4 వ వార్డులో దాదాపు పది లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ, 11 వ వార్డులో బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం, నారాపల్లిలోని 15 వ వార్డులో దాదాపు 62 లక్షల నిధులతో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులు, 17 వ వార్డులోని ఎంఎస్ఆర్ కాలనీలో దాదాపు పది లక్షల నిధులతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. చైర్మన్ బి. కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ వేమన రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు నర్రీ ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అబ్బవతి సరిత, నల్లవెల్లి లక్ష్మి, ఎస్. సుధాలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, శకుంతల, దాసరి శంకర్, ఏఈ.నరేశ్ కుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, నర్రీ కాశయ్య, మోటుపల్లి శ్రీనివాస్, అబ్బవతి నర్సింహ, మందాడి నరేందర్ రెడ్డి, కేఎం. రెడ్డి, బోయపల్లి సత్తిరెడ్డి, సంతోశ్ నాయక్, బొక్కా బుచ్చిరెడ్డి, మీసాల రాజేశ్, జితేందర్ నాయక్, తిలక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ 2 వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేసిన మంత్రి మల్లారెడ్డి.

**మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో వంద మంది కార్యకర్తలు చేరిక**

అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీకి చెందిన పలువురు ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన ముఖ్యుల్లో ధ్యానమైన శ్రీరాములు ( డిఎస్ఆర్ )తో పాటు వంద మంది వరకు పార్టీలో చేరినట్లు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ చింతల రాజశేఖర్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**-ప్రజావాణిలో అందిన 130అర్జీలు**

**-కీసరలోని అటవీ భూముల కబ్జాలపై ప్రజావాణిలో ఫిర్యాదు**

**-కబ్జాలు కాకుండా కాపాడాలి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సంబంధిత అధికారులు సకాలంలో పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి ప్రజావాణిలో 130ధరఖాస్తులు అందినట్లు ఆయన వివరించారు. జిల్లా సంబంధిత వివిధ శాఖల అధికారులు స్పందించి ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించి పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆ సమస్యలకు సంబంధించి అర్జీదారులకు వివరాలను తెలియజేయాలన్నారు. వెంటనే ప్రజావాణి ధరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతితో ఆయన కలిసి ప్రజావాణిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...జిల్లాలోని కీసర గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 131లో గల 105.26ఎకరాల ఫారెస్ట్ భూమి ఉన్నట్లు, ఈ భూమిని కబ్జాలు చేస్తున్నారని, చెట్లను నరికి వేస్తున్నారని, ఓ వ్యక్తి అటవీ భూమిని చదును చేస్తున్నారని, సంబంధిత ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్‌కు ఎన్ని సార్లు చెప్పినా, ఫిర్యాదు చేసినా స్పందించటం లేదని సోమవారం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి ప్రజావాణిలో కీసర మండల వైస్ఎంపిపి జలాలుపురం సత్తిరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ నెల 9వ తేదీన యధేచ్ఛగ రెండు ఇటాచ్‌లు,ట్రాక్టర్లు పెట్టి ఫారెస్ట్ భూమిలో బ్లాస్టింగ్ కూడ చేశారని ఆయన తెలిపారు. బ్లాస్టింగ్ చేసిన సమయంలో కీసరగుట్ట చౌరస్తాలో కొంత మంది ఉన్నారని, వారిలో ఒక వ్యక్తి తలపై బండరాయి పడి తీవ్రగాయాలు అయినట్లు అతన్ని చక్రిపురం హాస్పిటల్‌లో చికిత్స వైద్యం చేయిస్తున్నామన్నారు. అతను కూలిపని చేసుకుని జీవిస్తున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ భూమిని కాపాడలేని సంబంధిత అధికారులను విధుల నుంచి తొలగించాలని, చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు ఆయన ఫిర్యాదు చేశారు.ఇదే అటవీ శాఖ అధికారులు ఉంటే మాత్రం ఫారెస్ట్ భూముల మ్యాప్‌ను మార్చి విక్రయించే ప్రమాదం కూడ ఉందని ఆయన వివరించారు. కీసర గ్రామానికి సుమారుగ 610.89హెక్టార్ల అటవీ భూమి అంటే 1508.24ఎకరాలు అటవీభూమి ఉందన్నారు. ఈ ప్రాంతంలోనే కళాశాలలు, క్రషర్స్ విచ్చలవిడిగా వెలిశాయని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, రవి ప్రకాశ్‌ల వీరిపై పూర్తి స్థాయిలో విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ అటవీ భూములకు సంబంధించిన మ్యాప్‌లు కూడ ఫిర్యాదు వెంట జతచేసి ఇవ్వటం జరిగిందని, విచారణ జరిపి అటవీ శాఖ అధికారులపై, కబ్జాదారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని జలాలుపురం సత్తిరెడ్డి కోరారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్‌కు అటవీభూములు కబ్జా అవుతున్నాయని ఫిర్యాదు చేసిన కీసర మండల నాయకులు జలాలుపురం సత్తిరెడ్డి దృశ్యం

# సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

**-బహుజన నాయకుడు సర్వాయి పాపన్న**

**-మంత్రి మహేందర్‌రెడ్డి,ఎంపి రంజిత్‌రెడ్డి,ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి**

**కుల్కచర్ల సెప్టెంబర్11,ప్రభాతవార్త :**

బహుజన నాయకుడు సర్వాయి పాపన్న అని ఆయన ఆవయాలకు అనుగుణంగా నడుచుకోవాలని మంత్రి మహేందర్‌రెడ్డి,చేవెల్ల ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గౌడ సంఘం మండల అద్యక్షుడు మాలె కృష్ణయ్య మండల గౌడ సంఘాల ఆద్వర్యంలో అతిరధ మహారధుల మద్య సర్వాయి పాపన్న విగ్రహన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న తన చిన్న తనంలో పశువుల కాపరిగా ఉండే వాడని అన్నారు. పదహారవ శతాబ్దంలో మొగలాయి వంశస్థులు గోల్కొండను రాజదానిగా చేసుకుని హిందువులపై పన్నుల రూపేణా ఆకృత్యాలు సాగించేవారని గౌడ కులస్థులకు కూడా తాటి,ఈత చెట్లపై పన్నులు విధించి వారిని కోలుకోలేని విదంగా హింసించారని తెలిపారు.అప్పటికే తొలి బహుజన చక్రవర్తిగా ఉన్న సర్వాయి పాపన్న యోగల్ సామ్రాజ్యంపై దండయాత్ర సాగించి విజచం సాగించారని అన్నారు.కేసిఆర్ ప్రభుత్వం గౌడ కులస్థులకు వరాల జల్లు కురిపించిందని తెలిపారు.2700 కోట్ల రూపాయలతో గౌడ సంక్షేమానికి కేటాయించిందని,వారికి ప్రత్యేక ఫించన్లు అందించిన ఘనత కేసిఆర్‌దే అని అన్నారు.కార్యక్రమం అసాంతం ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ప్రముఖ సింగర్ జ్ఞంగిరెడ్డి కళా బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ బుయ్యాని మనోహర్‌రెడ్డి,ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,జడ్‌పిటిసి రాందాస్‌నాయక్,స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి,పిఎన్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు ఘనపురం రాఘవేందర్ గౌడ్,కుల్కచర్ల మండల అద్యక్షుడు శేరి రాంరెడ్డి,రైతుభందు అద్యక్షుడు పీరంపల్లి రాజు,మార్కెట్ కమిటి చైర్మర్ బృంగి హరికృష్ణముదిరాజ్ సంఘం మండల అద్యక్షుడు చెలిమిల్ల చంద్రలింగం యరియు సబ్యులు అంబేద్కర్ సంఘాల అద్యక్షుడు తుప్పలి అశోక్‌కుమార్ మరియు వివిద గ్రామాలకు చెందిన గౌడ సంగం సొసైటి సభ్యులు,యువకులు,యువజన సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# విజయభేరి సభను విజయవంతం చేద్దాం

**- సభా స్థలంలో టీపీసీసీ రేవంత్‌రెడ్డి పూజలు, హాజరైన షాద్‌నగర్ నాయకులు**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 11, (ప్రభాతవార్త) :**

కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విజయబేరి సభను ఈ నెల 17న నిర్వహించబోతున్నామని ఈ సభను భారీ స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నాయకుడు తరలి రావాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సభ వేదిక వద్ద సోమవారం టీపీసీసీ రాష్ట్ర అద్యక్షుడు రేవంత్‌రెడ్డి, తెలంగాణ ఇంఛార్జీ మాణికరావు టాక్రే, మధుయాష్కిగౌడ్ తదితరుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ నుంచి వీర్లపల్లి శంకర్ పార్టీ నాయకులతో కలిసి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటికే విజయబేరి సభను విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పలు సమావేశాల్లో నేతలకు, కార్యకర్తలకు దిశానిరేద్దశం చేశారని, రాబోయే 17న విజయభేరి సభను ఘన విజయవంతం చేయాడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్దమవుతున్నారని ఆయన తెలిపారు. వచ్చే మూడు రోజుల పాటు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించి జిల్లా పార్టీ అధ్యక్షులు వారితో సమన్వయం చేసుకుంటామని అన్నారు. విజయ బేరి సభలో సోనియాగాంధీ 5 గ్యారంటి హామీలను విడుదల చేస్తారని, 18న ఉదయం 11 గంటలకు అన్ని నియోజకవర్గా కేంద్రాలకు జాతీయ నాయకులు చేరుకుంటారని, వారితో కలిసి 5 గ్యారంటీలకు సంబంధించిన పోస్టర్లను గ్రామాల్లోని ఇంటింటికి చేరవేస్తామని అన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి భోజనాలు చేయాలని, ఆ తర్వాత సమావేశాలు నిర్వహించి 5 గ్యారంటీ హామీలను వివరించాలని తెలిపారు. అందరి సహాయ సహకారాలతో 18వ తేదిన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించి విజయభేరి సభను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డి చేపట్టిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

# ఘనంగా బోనాల ఉత్సవాలు

**కడ్తాల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**

కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గం.లకు అభిషేక కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి,పోచమ్మ దేవా లయ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అభిషేకానంతరం స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి సతీమణి నవనీతతో తొలి బోనాన్ని సమర్పించారు. అనంతరం మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్ర మంలో జడ్పీటిసి దశరథ్ నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, స్థానిక ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి ఉత్సవ కమిటి చైర్మన్ సత్యం, సభ్యులు రాములు, మాలె మల్లేష్‌గౌడ్, రామచంద్రనాయక్, ఉపస ర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, మహేష్, అశోక్, యాదగిరిరెడ్డి, గ్రామ పెద్దలు భాస్కర్‌రెడ్డి, ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, చాట్ల లింగప్ప,యాదయ్యగౌడ్, శేఖర్‌రెడ్డి, రవి,వెంకటేష్ పాల్గొన్నారు.



ప్రత్యేక ప్రజల్లో ప్రజాప్రతినిధులు

# అంబురామన్న జాతరకు పోటెత్తిన భక్తజనం

**-శివనామ స్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు**

**-ఆలయ అభివృద్ధి కోసం రూ. 20 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే**



తట్టెపల్లి జాతరలో పాల్గోన్న ఆయా గ్రామాల ప్రజలు

**పెద్దేముల్, సెప్టెంబరు 11, ప్రభాతవార్త:**

శ్రావణమాసం చివరి సోమవారం నిర్వహించే అంబురామన్న జాతరకు భక్తజనం పొటెత్తారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి అటవీ ప్రాంతంలో వెలిసిన శ్రీ అంబురామేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఆయా గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రతియేటా చివరి సోమవారం నిర్వహించే అంబురామన్న జాతరకు నలుమూలల నుంచి ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఇక్కడకు చేరకున్న భక్తులకు మంచినీటి సౌకర్యం, వైద్యం, వసతి తదితర సౌకర్యాలు ఆలయ కమిటి సభ్యులు కల్పించారు.భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏలాంటి అవాంచనీయమైన సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరలో దుకాణాల సముదాయాలతో పాటు పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు,తినుబండరాలు తదితర వాటిని ఏర్పాటు చేశారు.

**అంబురామన్న ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి**

శ్రీ అంబురామేశ్వర స్వామి ఆశీస్సులతో తాండూరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం తట్టెపల్లి అంబురామన్నను ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఇంతకు ముందు ఆలయ అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజురు చేశామని, వాటితో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఆలయ కమిటి సభ్యుల వినతి మేరకు ఆలయ పరిసరాలలో షెడ్ల నిర్మాణం కోసం మరో రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి సభ్యులు ఏర్పాటు చేయడంతో వారిని అభినందించారు. ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని ఆలయ కమిటి అధ్యక్షుల్లు యు.వెంకటేశం, ఉపాధ్యాక్షులు కల్వ సందీప్, ప్రదానకార్యదర్శి యంపిటిసి శంకర్ నాయక్, కోశాధికారి సిహెచ్ అంజయ్య తదితరులు అన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి

**-డిఇఓకు వినతిపత్రం అందజేసిన మేడ్చల్ జిల్లా ఎస్‌టియుటిఎస్ నాయకులు**

**- డిఇఓ ఆఫీస్ ప్రాంగణం వద్ద ఉపాధ్యాయుల సందడి**



.మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయుల బదిలీలు,పధోన్నతులు పారదర్శకంగ నిర్వహించాలని డిఇఓ విజయకుమారికి వినతిపత్రం అందజేసిన జిల్లా ఎస్‌టియుటిఎస్ నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 11, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగ నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారికి మేడ్చల్ జిల్లా ఎస్‌టియుటిఎస్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఇఓను జిల్లా ఎస్‌టియుటిఎస్ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాగార్జున్ లు కలిసి వినతిపత్రాన్ని అందజేసి కోరారు. సీనియర్ లీస్టులో ఉన్న తప్పులను సవరించాలని, అర్హత గల ఉపాధ్యాయులందరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. తప్పుడు సమాచారం ఇస్తే వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిఇఓను కోరారు. దీనిలో వారితో పాటు పలువురు ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

..కలెక్టరేట్‌లో ఉపాధ్యాయల బదిలీలు,పధోన్నతుల సందర్భంగ ఉపాధ్యాయుల సందడి సోమవారం నెలకొంది. ఉపాధ్యాయుల బదిలీల,పధోన్నతుల సందర్భంగ అభ్యంతరాలు పలు విషయాలపై ఉపాధ్యాయులు చాలా మంది కలెక్టరేట్‌కు చేరుకుని తమ వివరాలను అభ్యంతరాలను తెలియజేస్తున్నారు. అయితే సీనియారిటీ జాబితా త్వరలో రానున్నట్లు సమాచారం. ఉపాధ్యాయుల బదిలీలు, పధోన్నతలు నిర్వహించనున్నందున ఉపాధ్యాయుల్లో బదిలీలు,పధోన్నతుల విషయంపై ఉపాధ్యాయ వర్గం అంత టెన్షన్..టెన్షన్‌లో ఉంటున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరేట్‌లోని డిఇఓ కార్యాలయంకు పెద్ద ఎత్తున చేరుకుని బదిలీలు, పధోన్నతుల విషయంపై సంబంధిత అధికారులను, సిబ్బందిని కలిసే పనిలో ఉపాధ్యాయులంత బిజీబిజీగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు,పధోన్నతుల విషయంపై షెడ్యూల్‌ను ఖరారు చేయటంతో నిబంధనల ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికార యంత్రాంగం దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తుంది.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఇఓ కార్యాలయ ప్రాంగణంలో ఉపాధ్యాయుల సందడి నెలకొన్న దృశ్యం

## మేడ్చల్‌లో ఓటు హక్కుపై అవగాహన




ఓటు హక్కుపై అవగాహన నిర్వహిస్తున్న అధికారులు

**మేడ్చల్, సెప్టెంబర్ 11. ప్రభాతవార్త :**
రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు అన్నాడు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వయించారు. కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆర్పీలు ముగ్గుల ద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మాత, ప్రాంత, లింగ, జాతి, భాష భేదం లేకుండా 18 సంవత్సరాలు నిండి వారందరికి భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని అన్నాడు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించాడు. ఎలాంటి ప్రభావానికి లోను కాకుండ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించాడు. కార్యక్రమంలో నాయకుడు శ్రవణ్ కుమార్, మున్సిపల్ ఇంచార్జ్ ఆర్ఓ రాంచందర్, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి భూమిపూజ



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 11. ప్రభాతవార్త :**
గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సోమవారం మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ చామకూర మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, జైపాల్‌రెడ్డి, హేమంత్‌రెడ్డి, బాల్‌రాజ్, మాజీ సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్ ముదిరాజ్, నాయకులు దేవేందర్ ముదిరాజ్, సురేందర్ గౌడ్, జనార్దన్‌రెడ్డి, సురేశ్ ముదిరాజ్, అంజనేయులు, జగన్, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్ ముదిరాజ్, మధు, నాగరాజు, నవీణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖ ఉప కార్యాలయం ప్రారంభం



పంచాయతీరాజ్ శాఖ ఉప కార్యాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కడ్తాల్, సెప్టెంబరు 11 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల కేంద్రంలో పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీరింగ్ విభాగం, ఉప కార్య నిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటి ఈఈ తిరుపతిరెడ్డి, ఎంపిపి కమ్లిమొత్యనాయక్, కడ్తాల్ గ్రామ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, కడ్తాల్ మండల రైతు సమన్వయ సమితి కమిటి అధ్యక్షుడు జోగు వీరయ్య, ఎంపిటిసి సభ్యులు గోపాల్, కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, పరమేష్, ఎఈ విద్యాసాగర్, పరమేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల సమస్యపై నిరవధిక సమ్మె



ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, మద్దతు తెలిపిన ఏఐటీయూసి, సీఐటీయూ నాయకులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిరవధిక సమ్మెకు దిగారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్ల, సహాయకుల సంయుక్త కార్యాచరణ కమిటీ (జేఏసీ-ఏఐటీయూసీ, సిఐటియూ) ఆధ్వర్యంలో నివధిక సమ్మె చేపట్టారు. మేడ్చల్ జిల్లా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు పి.సుచిత్ర, ఏఐటీయూసి ప్రధానకార్యదర్శి కల్లూరి జయచంద్ర, సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్.సభితల ఆధ్వర్యంలో దీక్షా శిభిరం ఏర్పాటు చేసుకొని సమ్మెలో ఉన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, గ్రాండ్‌డ్యూటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రేణుక, వెంకటలక్ష్మి, చంద్రకళ, మంగాదేవి, విశావి, హైమవతి, రమ, సుభద్ర, తులసీ, పున్నమ్మ, పుష్ప, కవిత, బాలమణి పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాకు ఓపీ చిటీబుక్స్ అందజేత

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు శ్రద్ధ చూపాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని బస్తీదవాఖానాలో సోమవారం ఓపీ చిటీ బుక్స్ డాక్టర్ ఫణీంధర్‌రెడ్డికి అందజేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు రోగం, చికిత్స, మందులు రాసేందుకు ఓపీ చిటీ అందుబాటులో లేకపోవడంతో వైద్యుడు చిన్న కాగితం మీద రాసి ఇస్తున్నారు. ఈసమస్యపై 3వ వార్డు కౌన్సిలర్ బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి స్పందించి ఓపీ చిటీల బుక్స్‌లను ముద్రణ చేయించి అందించారు. బస్తీ దవాఖానాలో ఏమైనా సౌకర్యాలు కల్పించాల్సీ ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యాయాదవ్ తెలిపారు. కాగా ప్రభుత్వం పట్టణాల్లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలో వైద్యులు రాయడానికి కనీసం ఓపీ చిటీ కూడా లేకపోవడం గమనార్హం. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు చందుపట్ల వెంకటరెడ్డి, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసీ జంపాల రమేష్, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహిముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎఫ్‌సీనగర్ బస్తీ దవాఖానాకు ఓపీ చిటీబుక్స్‌ను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కౌన్సిలర్లు వెంకటరెడ్డి, సంగీతారెడ్డి

# ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఏడీఎ

**కొడంగల్, సెప్టెంబర్ 11ప్రభాతవార్త**
కొడంగల్ పట్టణ పరిధిలోని ఎరువుల దుకాణాలను సోమవారం వ్యవసాయ శాఖ కొడంగల్ డివిజన్ సహాయ సంచాలకులు కె.శంకర్‌రాథోడ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆయా ఎరువుల దుకాణాల్లో ఎరువులు, పురుగుల మందుల నిల్వలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు అమ్మే డీలర్‌లకు ఆయన పలు సూచనలు చేశారు. డీలర్‌లు ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే రైతుల ఆధార్ వివరాలను నమోదు చేసి ఎరువులను క్రయవిక్రయాలు చేసుకోవాలని ఆదేశించారు. డీలర్‌లు ఈ పాస్ మిషన్‌లో ఉన్న స్టాక్‌ను తప్పనిసరిగా క్లియర్ చేయాలన్నారు. అలాగే ప్రస్తుతం వరి, పత్తి పంటలకు యూరియా అవసరం ఉన్నందున డీలర్‌లు సరియైన మోతాదులో యూరియా క్రమవిక్రయాలు చేయాలన్నారు. డివిజన్ పరిధిలో సరిపడా యూరియా స్టాక్ ఉన్నందున రైతు సోదరులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. డీలర్‌లు ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రైతులు తొందరపడకుండా యూరియా ఎక్కువ మోతాదులో వాడకుండా వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదులో మాత్రమే యూరియా వాడాలని సూచించారు. ప్రస్తుతం డివిజన్ పరిధిలో సుమారు 150 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. కార్యక్రమంలో కొడంగల్ ఏఈఓ రాజురాథోడ్, సీనియర్ అసిస్టెంట్ జైవర్ధన్, జూనియర్ అసిస్టెంట్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఎ శంకర్‌రాథోడ్

# గురుకుల్‌లో జోనల్‌స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



వాలీబాల్ పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపికైన జ్యోతిరావుపూలే గురుకుల్ పాఠశాల జట్టు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లోని గురుకుల్ కళాశాల మైదానంలో సోమవారం ఎస్‌జిఎఫ్‌ఐ జోనల్‌స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం అయ్యాయి. ఘట్‌కేసర్, మేడిపల్లి మండలాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల అండర్-14, అండర్-17 సంవత్సరాల బాలబాలికలకు ఈనెల 13 వరకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జోనల్ కార్యదర్శి కె.శ్రీరాములు తెలిపారు. గురుకుల్ మైదానంలో సోమవారం అండర్-14, అండర్-17 వాలీబాల్ పోటీలు నిర్వహించగా 42 స్కూళ్ల నుంచి జట్లు పాల్గొనగా ఘణాపూర్ రోడ్డులోని మహాత్మా జ్యోతిరావుపూలే బాలుర గురుకుల్ పాఠశాల జట్టు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యింది. 12న ఖోఖో, 13న కబడ్డీ పోటీలు జరుగుతాయని, విద్యార్థిని, విద్యార్థులు తమ స్కూల్ బోనాఫైడ్, ఆధార్‌కార్డులు జిరాక్స్‌లను పోటీ రోజున తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఇతర వివరాలకు జోనల్ కార్యదర్శి కె.శ్రీరాములు సెల్‌నంబర్: 9640501084కు సంప్రదించాలని పేర్కొన్నారు. ఈపోటీల్లో ఘట్‌కేసర్ జడ్పీహెచ్ఎస్ పీడీ వినోద్‌కుమార్, ఎదులాబాద్, కొర్రెముల జడ్పీహెచ్ఎస్‌ల పీఈటీలు తిరుమల్‌రెడ్డి, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యాచారంలో ప్రారంభమైన అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

**యాచారం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**
అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెను సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి. బ్రహ్మయ్య, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మిలు సమ్మెను ప్రారంభించి అనంతరం తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మండలంలోని అ ంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేపట్టినట్లు తెలిపారు. అంగన్‌వాడీలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల నాయకులు యాదమ్మ, అండాలు, ప్రేమలత, విజయలక్ష్మి, పద్మ, చాంద్ సుల్తానా, విమల, రమణ, సుజాత పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

## ఓటరు నమోదు ప్రక్రియను సక్రమంగా చేయాలి



ఏయూలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త మల్లేశ

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటర్ నమోదు చేసుకునేలా చేయాలని ఏయూ ఎన్ఎస్ఎస్ సెల్ సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో సోమవారం సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లేశ మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రక్రియపై ఆయన వాలీంటర్లకు తెలియజేశారు. ఓటర్ హెల్ప్ లైన్ ప్రాధాన్యతను వివరిస్తూ ప్రక్రియను సజావుగా చేపట్టాలని సూచించారు. వివరాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 1950కు సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సెల్ యూనిట్-1 సమన్వయకర్త డాక్టర్ జి.బాబాశంకర్, యూనిట్- ప్రోగ్రామ్ అధికారి డాక్టర్.పి.నవీన్, సీనియర్ వాలీంటర్లు సింధు, మనీష, శాంతశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అవుషాపూర్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాక

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌కు మంగళవారం కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విచ్చేస్తున్నారని మండల బిజెపి అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు తెలిపారు. అవుషాపూర్‌లోని పీపీఆర్ కన్వెన్షన్‌హాలులో ఉదయం 11:30 గంటలకు జరిగే రాష్ట్ర యువమోర్చ సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశకం చేస్తారని చెప్పారు. ఈమేరకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పర్యటన, సమావేశం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈసందర్భంగా కేంద్రమంత్రి పర్యటన నేపథ్యంలో ఘట్‌కేసర్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## ఆశా వర్కర్లకు పనికిదగ్గ వేతనం ఇవ్వడం లేదు

**కొల్చారం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** ఆశా వర్కర్లకు పనికి దగ్గ వేతనం ఇవ్వడం లేదని ఆశా వర్కర్లు సౌందర్య, గీతలు అన్నారు. యూనియన్ పిలుపు మేరకు ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో కొల్చారం పోలీసులు ఏఎస్ఐ వాణి ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు సౌందర్య, గీతలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పొట్ట నింపని ఉద్యోగాన్ని నమ్ముకొని జీవితాన్ని వెల్లదీస్తున్నామని అన్నారు. కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. యూనియన్ పిలుపు మేరకు తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారని తెలిపారు.

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీగా విగ్రం రాజన్‌గౌడ్

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీగా పెద్దశంకరంపేటకు చెందిన విగ్రం రాజన్‌గౌడ్ నియామితులయ్యారు. రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన తీసుకున్నారు. బీసీ కులాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన ఎవో

**పెద్దశంకరంపేట, సెప్టెంబర్11 ప్రభాతవార్త:** రైతులు పత్తి పంట సాగు చేసేటప్పుడు యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని పెద్దశంకరంపేట మండల వ్యవసాయాధికారి రాజేష్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిరుమలాపూర్‌లో పత్తి పంటను ఆయన పరిశీలించారు. పత్తి పంటలో ప్రధానంగా ఎర్ర నల్లి, తామర పురుగులు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, వర్షాలు అధికంగా ఉన్న సమయంలో చలి వాతావరణంలో పంటను పాడుచేస్తాయని రైతులకు వివరించారు. తామర పురుగుల నివారణకు వాడాల్సిన మందుల గురించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. రైతులు పంటలు సాగుచేస్తున్నప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉంటే వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దు

**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 11 (ప్రభాతవార్త):** మండలంలోని రైతులు యూరియా కోసం ఆందోళన పడవలసిన అవసరం లేదని మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. సోమవారం జగదేవ్‌పూర్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను సందర్శించి ఈ-పాస్ మిషన్‌లోఉన్న నిల్వలను, గోదాములో నిల్వ ఉంచిన యూరియా బస్తాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 85 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, యూరియా కొరకు ఎవరూ ఆందోళన పడవద్దని రైతులకు సూచించారు. కొందరు రైతులు యూరియా దొరకడంలేదని అధికమొత్తంలో బస్తాలను కొనుక్కొని నిల్వ ఉంచుకుంటున్నారని, ఎవరూ ఎక్కువ మొత్తంలో నిల్వ ఉంచుకోవద్దని, రైతులు యూరియా అధిక మొత్తంలో వాడినట్లయితే తెగుళ్ళు, పురుగుల ఉధృతి పెరిగి పంట నష్టం జరుగుతుందని తెలిపారు. అధిక దిగుబడులు పొందాలంటే వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఎకరానికి సగం బస్తా లేదా ఒక బస్తా యూరియా మాత్రమే వాడాలన్నారు.

## క్లిష్టమైన పరిస్థితులలో ఎంతో సహాయపడుతుంది

శామీర్‌పేట సెప్టెంబర్11,ప్రభాతవార్త : ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ తయారీలో అగ్రగామిగా ఉన్న హైదరాబాద్‌కు చెందిన రఘువంశీ గ్రూప్ తయారీ, సరఫరా చైన్ కోసం స్వయం ప్రతిపతి కలిగిన పరిష్కారాల్లో ముందంజలో ఉన్న పార్ ఈస్ట్ సంస్థతో చేతులు కలిపింది. ఇది ఇండస్ట్రీ 4.0 ద్వారా ప్రేరేపితమైన ఆటో మేషన్ వల్ల వచ్చిన విస్తరణకు ప్రత్యక్ష స్పందన..ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయశ్ రంజన్ , మేనేజింగ్ డైరెక్టర్ వంశీ వికాస్‌తో కలిసి సాయుధ దళాల కోసం మానవరహిత గైడెడ్ వెహికల్ (యూజీవీ)ను అరోబోట్ ప్రారంభించారు. అరోబోట్ అనే ఈ స్టార్టప్ సంస్థ సాయుధ దళాల కోసం మానవరహిత గైడెడ్ వెహికల్ (యూజీవి) రూపొందించింది. ఇది వారికి రవాణా, నిఘా, క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు, ఉపరితలాల్లో వారికి ఎంతో సహాయపడుతోంది. వెల్లడించారు.

# సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించేది లేదు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :**
సనాత ధర్మాన్ని కించపరిచే విధంగా ఎవరూ మాట్లాడినా సహించేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి హెచ్చరించారు. సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జై శ్రీరాం..భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా హిందూ ధర్మాన్ని కించపరుస్తూ మాట్లాడితే సహించేది లేదన్నారు. రాజ్యాంగ పదవిలోని వ్యక్తి శ్రీరాముడు, శ్రీకృష్ణుడికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. హిందువులు ఐకమత్యంగా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ సమాజం మేల్కొని సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ కుట్రలు పన్నుతున్నవారిని తరిమికొట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్‌రావు, లక్కిరెడ్డి తిరుమల, తొడూపునూరి వెంకటేశం, వేణుగోపాల్, విజయ్ పాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, శంకర్, వీరచారి, వేణుగోపాల్, నరేష్, యాదన్ రావు, కృష్ణ, పద్మ, సుగుణ, జ్యోతి పాల్గొన్నారు.



స్టాలిన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

## విశ్వశాంతియాగం నిర్వహణపై మంత్రికి ఆహ్వానం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:**
ఎదులాబాద్‌లో నిర్వహించే విశ్వశాంతియాగం నిర్వహణకు సహకరించాలని ఆలయ ధర్మకర్తలు మంత్రి మల్లారెడ్డిని కోరారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి దేవస్థానం ధర్మకర్తలు కంట్లం శంకరప్ప, శివకుమార్‌లు మంత్రి మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఎదులాబాద్‌లో జరిగే విశ్వశాంతియాగానికి విచ్చేయాలని మంత్రిని కోరారు. ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబమల్లికార్జునస్వామి దేవస్థానం ఆవరణలో 2023 అక్టోబర్ 24 నుంచి 2024 అక్టోబర్ 13 విజయదశమి వరకు విశ్వశాంతియాగం జరుప తలపెట్టినామని తెలిపారు. దేవాలయాన్ని సందర్శించాలని వారు మంత్రిని కోరగా సానుకూలంగా స్పందించి వస్తామని చెప్పినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఘట్‌కేసర్ సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, వార్డుసభ్యులు ఉదారి సత్యనారాయణ, నాయకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, బొక్క క్రిష్ణారెడ్డిలు ఉన్నారు.

## అలియాబాద్‌లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ,బోనాలు,రంగం



అలియాబాద్‌లో అమ్మవారిని దర్శించుకున్న గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, ఉపసర్పంచు ప్రభాకర్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**
అలియాబాద్ గ్రామంలో మూడు రోజుల పాటు బొడ్రాయి ప్రతిష్ట, బోనాలు, రంగం పూజా కార్యక్రమాలను ఘనంగ జరుపుకున్నారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని అమ్మవారి ఆలయం వద్ద రంగం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శని,ఆది,సోమవారాలలో బొడ్రాయి ప్రతిష్టను, బోనాల పండుగను, రంగం పూజా కార్యక్రమాన్ని ఘనంగ కన్నుల పండుగగా జరుపుకున్నారు. అలియాబాద్ గ్రామంలో ప్రజలు మూడు రోజుల పాటు పండుగను ఘనంగ జరుపుకున్నారు. గ్రామ ప్రజలు అందరు భక్తిపారవశ్యంలో మునిగారు. పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొనటం జరిగింది. గ్రామ సర్పంచు గుర్క కుమార్‌యాదవ్, ఉపసర్పంచు జి.ప్రభాకర్‌రెడ్డి, పలువురు వార్డుసభ్యులు, ఎంపిటిసిలు సగ్గ శ్రీనివాస్, కోదూరి అశోక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, మండల దళితసేన నాయకులు బి.నాగరాజు, పార్టీ నాయకులు కె.శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెబాటలో అంగన్‌వాడీ ఉద్యోగులు

**-ప్రభుత్వం స్పందించే వరకు నిరవధిక సమ్మె కొనసాగింపు**



శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద అంగన్‌వాడి ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లిన నిరసనలు తెలుపుతున్న దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 11, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి (టీచర్స్) కార్యకర్తలు, హెల్పర్స్ తమ సమస్యలను పరిష్కరించటం లేదని నిరసిస్తూ సోమవారం నుంచి సమ్మెబాట పట్టారు. సోమవారం శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద (మండల కార్యాలయం) అంగన్‌వాడి కార్యకర్తలు సమ్మెలోకి దిగి నిరసన కార్యక్రమాలను ప్రారంభించారు. సోమవారం నుంచి శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల అంగన్‌వాడి ఉద్యోగులు నిరవధికంగ సమ్మెలోకి వెళ్లారు. తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు, ఎఐటియుసి మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగ అంగన్‌వాడి ఉద్యోగులు సమ్మెలోకి దిగటం జరిగింది. అంగన్‌వాడి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వాలని, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, న్యాయమైన తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్స్, పలువురు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించే వరకు తమ సమ్మెను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## భవన నిర్మాణాల్లో వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** వినియోగదారులకు నాణ్యత, ప్రమాణాలతో కూడిన మెరుగైన సేవలు అందిస్తేనే ఉత్తమ ఫలితాలు ఉంటాయని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యాయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో సోమవారం శ్రీవిష్ణువరహ లక్ష్మినర్సింహ్మస్వామి ఎన్‌క్లేవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అపార్ట్‌మెంట్ నిర్మాణ బ్రోచర్‌ను ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి విడుదల చేశారు. ఎన్ఎఫ్‌సీనగర్ హెచ్ఎండిఏ లేఔట్ ప్లాట్ నెంబర్ 25లో 396 గజాల విస్తీర్ణంలో అపార్ట్‌మెంట్‌ను నిర్మించేందుకు నిర్వహకులు బ్రోచర్ ఆవిష్కరణ గావించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యాయాదవ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బొక్క సంగీతా ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి బ్రోచర్‌ను విడుదల చేయగా నిర్వహకులు వారిని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు మెడబోయిన వెంకటేశ్, కనపాల రాజేశ్, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, మాజీ ఉపసర్పంచ్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడిల రాంచంద్రారెడ్డి, బొక్క జంగారెడ్డి, విబి.వెంకట్‌నారాయణ, దూసరి బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు బర్ల హరిశంకర్, అల్వ వీరారెడ్డి, జి.సంజీవరెడ్డి, పెంటారెడ్డి, బి. క్రిష్ణారెడ్డి, బి.సత్తిరెడ్డి, సతీష్, వీరేశం, కె.హరికిషన్‌రెడ్డి, కె.నర్సింహ్మారెడ్డి, బి.సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

**కుల్కచర్ల ఎప్రిల్ 11,ప్రభాతవార్త :**
రైతుల అభ్యున్నతికి కేసిఆర్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వం ఉన్న రైతులకు చిర కానుకగా గోడ గడిచారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల పక్షపాతి అని రైతులకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడని ఆయన తెలిపారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్, జడ్పిటిసి రాందాస్ నాయక్, తుల్సీరాం నాయక్ పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HONBLE IV ADDITONAL SENIOR JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DSITRICT; AT: L.B.NAGAR**
**O.S.NO. 435 OF 2018**

**Between:**
1. Smt Gundla Premalamma, W/o Gundla Balaram Goud, Age : 56 years, Occ : House wife.
2. Gundla Narender, S/o Balaram Gundla, Age : 40 years, Occ : Business.
3. Gundla Shiva Kumar, S/o Balaram Gundla, Age 34 years, Occ : Business.
4. Gundla Ashok Goud , S/o Balaram Gundla, Age : 29 years, Occ : Business.
5. Gundla Varalakshimi, D/o Balaram Gundla, Age 27 years, Occ : House wife, R/o House NO.7-3-239/1, Plot NO.8, New Sai Ram Colony, Bairamalguda village, Saroornagar Mandal, Ranga Reddy District, Telangana state.

**Plaintiffs.**

**And**

Anjani Devi Gangineni, D/o Gangineni Venkaiah, Age : 31 years, Occ : Software Engineer, R/o Polavaram Post, Mundlamuru Mandal, Praksham District, Andhra Pradesh State

**....Defendant**

**NOTICE TO DEFENDANT**

Whereas the plaintiffs have filed the above suit for specific performance in respect of suit schedule of property If any person or persons have any objection on the above case, please appear before the Hon'ble court on 21-09-2023 at 10.30 am either in person or pleader, otherwise the suit will be determined in exparte.

**SCHEDULE OF PROPERTY**

All that the piece and Parcel of all that the Plot NO.8 admeasuring Are of 200 Sq.yards and Plot No.9 admeasuring 200 Sq.yards total land admeasuring 400 Sq.yards in Survey No.185 situated at ABDULLAPURMENT VILLAGE, ABDULLAPURMET MANDAL, (OLD HAYATHNGAR MANDAL) Ranga Reddy Dist bounded by North : 20' wide Road, South : neighbours land, East : Plot No.10, West : Plot NO.7.

**(ORDER OF THE COURT)**
**Samudrala Srinivasa Rao,**
Advocate
Counsel for the Plaintiffs

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 11,(ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన క్యార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ వల్లన అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ పాలన వస్తుందని ఆయన ఆశభావం వ్యక్యం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, అసన్, నాయకులు ఆబెద్‌ఆలీ, జహీరుదిదన్, ఎంతియాజ్,ముజామమి, ఆసిప్ ఆలీ తదితరులు ఉన్నారు.

### సల్వేంద్రిగూడలో శుభకార్యం నేరవెర్చినందుకు ధన్యవాదాలు

**-లక్ష్మికటాక్షం సిద్ధించాలని సర్పంచ్ వేడుకోలు**

**నందిగామ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** నందిగామ మండలం సల్వేంద్రిగూడ గ్రామంలో జరిగిన బోడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ జింకల సుజాత చంద్రశేఖర్,వార్డు సభ్యులు,ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.అందరికి మంచి జరగాలని లోక కళ్యాణం కోసం ఈ మహా యజ్ఞంలో పాలు పంచుకున్న దాతలకు,ఆయా పార్టీల రాజకీయ నేతలకు ,సహకరించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని వారు పేర్కొన్నారు.ఈ శుభకార్యంలో తెలియక జరిగిన చిన్న చిన్న పోరపాట్లను పెద్ద మనస్సుతో మన్నించాలని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ మహకార్యంతో సల్వేంద్రి గూడ ప్రజలకు లక్ష్మికటాక్షం సిద్దించాలని వేడుకున్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 11,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మహేష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి నివేధికలతో హాజరు కావాలని ఆయన సూచించారు. అలాగె మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన పెర్కొన్నారు. ఉదయం 11:30గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ**

**-ప్రారంభమైన అంగన్వాడి ఉద్యోగుల నిరవదిక సమ్మె**



అంగన్వాడి ఉద్యోగుల నిరవదిక సమ్మెలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:** అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పోచమోని కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త సమ్మె పిలుపుమేరకు సోమవారం మంచాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం అవరణలో నిరవదిక సమ్మెను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26000వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సుప్రిమ్ కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి చెలించి, పెన్షన్,ఇఎస్ఐ,ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు.అదేవిదంగా రిటైర్మెంట్ బెనిఫిట్ అంగన్వాడి కార్యకర్తలకు రూ.10లక్షలు,ఆయాలకు రూ.5లక్షలు అందజేసి రిటైర్మెంట్ వయాస్సు 60ఏండ్లగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పద్మ,వైదేవి,సుమతమ్మ ,వరలక్ష్మి, యాదమ్మ, జ్యోతి,జయమ్మ తదితరులున్నారు.

### శ్రీ వెండి కొండ సిద్ధేశ్వర స్వామిని దర్శించుకున్న తోకల శ్రీనివాస్ రెడ్డి



**శంషాబాద్ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** శ్రావణమాసం సందర్భంగా శంషాబాద్ పట్టణంలోని శ్రీ వెండికొండ సిద్ధేశ్వర ఆలయం వద్ద నిర్వహిస్తున్న జాతర కార్యక్రమానికి జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.సోమవారం జాతర ముగింపు సందర్భంగా స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు.సిద్దులగుట్ట చైర్మన్ మడపతి నరేందర్ ప్రవీణన తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... స్వామివారి చల్లని ఆశిస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

### విద్యార్థి చదువుకు ఉప్పల ట్రస్ట్ సాయం

**తలకొండపల్లి సెప్టెంబర్11,ప్రభాతవార్త :** మండలానికి చెందిన పేదకుటుంబానికి చెందిన విద్యార్థి స్వాతి ఉన్నత చదువుల కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌ను కలిసి వారి సమస్యలను వివరించారు.వెంటనే స్పందించిన వెంటనే ఆయన ఉప్పల ట్రస్ట్ నుండి విద్యార్థిపై చదువులకు 15వేల రూపాయల చెక్కును విద్యార్థికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓరుగంటి వెంకటరెడ్డి,చెవిటి విజయ కుమార్,నరసింహా,తిరుపతయ్య గౌడ్, శ్రీను,రాజు,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హైవేపై అండర్ పాస్ రోడ్డును యధావిధిగా ఉంచాలి

**-ఎమ్మెల్యేకు సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్**

**శంషాబాద్ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** పెద్దషాపూర్ గ్రామపంచాయతీ ముఖద్వారం దగ్గర నేషనల్ హైవే రోడ్డు కింద ఉన్న అండర్ పాస్ రోడ్డును యధావిధిగా కొనసాగించాలని కోరుతూ రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. జూకల్ అలీకోల్ తండా పెద్దషాపూర్ తండా మదనపల్లి కొత్త తండా,బురుజు గడ్డ తండా తదితర గ్రామాల ప్రజలు నేషనల్ హైవే రోడ్డు దాటాలంటే ప్రమాదకరంగా మారిందని దీనితో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఎమ్మెల్యేకు వివరించారు.ప్రస్తుతం హైవే రోడ్డు కింది నుండి ఉన్న అండర్ పాస్ రోడ్డు ద్వారా పాఠశాల విద్యార్థులు,వృద్ధులు గ్రామస్థులు తిరుగుతున్నారని దీనితో ప్రమాదాలు తగ్గముఖం పట్టాయని వారు తెలిపారు.నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా పనులు చేపడుతున్నారని అండర్ పాస్ రోడ్డును మూసివేస్తారని ప్రచారం జరుగుతున్నదని దీనిపై వెంటనే ఎమ్మెల్యే స్పందించి అండర్ పాస్ రోడ్డు మీద ఉంచే విధంగా ఆదేశాలు జారీ చేయాలని చెక్కల చంద్రశేఖర్ కోరారు.5,6 గ్రామాల ప్రజలకు ఈ అండర్ పాస్ రోడ్డు ద్వారా ప్రయాణించడంతో ప్రమాదాలు తగ్గి సురక్షితంగా ఇండ్లకు చేరుకోగలుగుతున్నారని వివరించారు.



ఎమ్మెల్యే వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్,తదితరులు

యాధావిధిగా ఉండే విధంగా చూడాలని ప్రకాష్ గౌడ్‌ను కోరారు.ఎమ్మెల్యే చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అండర్ పాస్ రోడ్డు యధావిధిగా ఉండే విధంగా చూడాలని కోరారు.ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్‌కు కూడా వారు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్,మండల కో ఆప్షన్ మెంబర్ గౌస్ పాషా,వార్డు సభ్యులు నాగం,లక్ష్మణ్,మానయ్య,ఉదయ్ గౌడ్,గ్రామ యువకులు,శేరి హరి,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేదనూరు చెన్నకేశ్వరస్వామి దేవాలయం నూతన కార్యవర్గం ఎన్నిక

**- ప్రమాణ స్వీకారం చేయించిన ఎండోమెంట్ అధికారి ప్రవీణ్**



దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు గ్రామస్తులు

**కందుకూరు, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త:** మండల పరిదిలోని నేదునూరు గ్రామంలో దేవాదాయశాఖ ఆద్వర్యంలో ఉన్న చెన్నకేశ్వరస్వామి దేవాలయం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం దేవాలయం ప్రాంగణంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నూతన కమిటీచేత ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ చేర్మెన్‌గా కళ్యాణ్‌కార్ రూప్‌చందర్, కమిటీ సభ్యులుగా వీరమల్ల శ్రీరాములు, పెద్దింటి యాదిరెడ్డి, ఎం సరళారెడ్డి, మర్ల అంజయ్య యాదవ్, చక్రవర్తుల శ్రీనివాసాచార్యులు, చేత అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటీ చేర్మెన్ రూప్‌చందర్ మాట్లాడుతు మంత్రి సబితారెడ్డి సహకారంతో నూతన కమిటీ ఏర్పాటు జరగిందని మంత్రి అశీర్వాదంతో చేర్మెన్‌గా బాద్యతలు పొందడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సహకారంతో కమిటీ సభ్యుల ప్రజా ప్రతినిదుల సహకారంతో గ్రామ పెద్దల సహకారంతో దేవాలయ అభివృద్ధికి పాటుపడతానని మంత్రి నమ్మకాన్ని నిలుపు కుంటానని తెలిపారు. దేశాలయంలో ప్రజల మనోభావాలకు అనుగణంగా స్వామివారి సేవాకార్యక్రమాలను విస్తరించడం దేశాలయాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్‌చేర్మెన్ డి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు యస్ రాజశేకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ఉన్ని వెంకటయ్య, రైతుబందు సంఘం మండల కన్వీనర్ బిఆర్ క్రిష్ణరాం భూపాల్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సాద పాండురంగారెడ్డి, తోపాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల నిరసనలు

**-రిలే నిరహారదీక్షలు..బోనాలతో ఊరేగింపు**

**-డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు వినూత్న తీరులో వినతిపత్రం అందజేసిన వైనం**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు రిలేనిరహారదీక్షలు చేస్తున్న సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు, పాల్గొని మద్దతు తెలిపిన ఎస్‌టియుటిఎస్ నాయకులు



కలెక్టరేట్ ముందు నిరసనలు తెలుపుతూ సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు బోనాలతో అమ్మవారి ఆలయానికి వెళుతున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 11, ప్రభాతవార్త** సర్వ (సమగ్ర) శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ రిలే నిరహారదీక్షల్లో పాల్గొంటున్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రిలేనిరహారదీక్షలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేసి రాష్ట్ర విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. గత 13రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగ సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు రిలే నిరహారదీక్షలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమని వారు అన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు రిలే నిరహారదీక్షలు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. అయితే సోమవారం కలెక్టరేట్ వద్ద రిలే నిరహారదీక్షల్లో పాల్గొన్న సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు సమీపంలోని ఉప్పరిపల్లిలో ఉన్న అమ్మవారి ఆలయానికి మహిళలు, పలువురు బోనాలతో నిరసనలు తెలుపుతూ వెళ్లి సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. అదే విధంగ ఉప్పరిపల్లిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంకు కూడ వినతిపత్రాన్ని వారు జెఎసి నాయకులు అందజేశారు. జిల్లాకు చెందిన ఎస్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని వారికి మద్దతు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ రిలేనిరహారదీక్ష కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా జెఎసి అధ్యక్షులు డి.శ్రీనివాస్, కమిటీ నాయకులు జగదీశ్, కిరణ్, మల్లేశ్, పలువురు పాల్గొన్నారు.

# ఉదయనిధి స్టాలిన్ క్షమాపణ చెప్పాలి

**-మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు విక్రంరెడ్డి**

**మేడ్చల్, సెప్టెంబర్ 11. ప్రభాతవార్త :** సనాతన హిందు ధర్మంపై అనుచిత వాఖ్యలు చేస్తే హిందూ సమాజం ఊరుకునె పరిస్థితి లేదని బిజెపి మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి అన్నాడు. ఉదయనిధి స్టాలిన్ హిందూ ధర్మంపై చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని అంబేదర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఉదయనిధి స్థాలిన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విక్రంరెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మంపై అనాచిత వాఖ్యలు చేయడం ఉదయనిధి స్థాలిన్ అవివేకమని, వెంటనే ఆయన హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎంపిపి ఫోరం అధ్యక్షుడు, ఘట్‌కేసర్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, హైమారెడ్డి, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల అధ్యక్షులు అంజనేయులు, శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు సుధాకర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడినడ, జగన్‌గౌడ్, ప్రేమ్ దాస్, శ్రీశైలం, శ్రీకాంత్, రాజు, లక్ష్మణ్, వంశీ, సంతోష్, రాఘవరెడ్డి, అవినాష్, జగదీష్, మహేష్, శ్రీరాములు, సర్వేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, సిఎం రాజు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో ఉదయనిధి స్టాలిన్ దిష్టి బొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

## రాజకీయ కుట్రతోనే చంద్రబాబు అరెస్టు

**-అసత్యాలతో చంద్రబాబు ప్రతిష్టను దెబ్బతీసుకున్నారు**

**-తీవ్రంగా ఖండించిన టిడిపి నేత జిల్లెల బాల్ రెడ్డి**

**నందిగామ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ అధ్యక్షుడు ,మాజీ ఏపి సిఎం నారా చంద్రబాబు అరెస్టు రాజకీయ దురుద్దేశ్యంతోనే జరిగిందని నందిగామ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు జిల్లెల బాల్ రెడ్డి ఆరోపించారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ....రాబోవు ఎన్నికల్లో ప్రస్తుత సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఓడిపోతారనే భయంతోనే కేంద్రంతో కుమ్మకై అక్ర మ కేసులు పెటించి అర్ధరాత్రి అరెస్టు చేయించారని అన్నారు.యువనేత లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన,ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు.రాబోవు ఎన్నికల్లో సిఎం జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

### ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



ప్రత్యేక పూజలు చేస్తున్న జడ్పీటీసీ

**షాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. షాబాద్ మండలం కొమరబండ గ్రామంలో శ్రీబుగ్గ రామేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మాస చివరి సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకములు, కళ్యాణోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్య క్రమానికి షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, సర్పంచ్ ఏశాల చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంమోహన్‌రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

**కొడంగల్,సెప్టెంబర్ 11ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ ఈనెల 17న హైద్రాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సపభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పరిగి మాజీ ఎమ్మెల్యే టీ.రాంమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం కొడంగల్‌లోని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సోనియాగాంధీ,మల్లిఖార్జున ఖర్గేలు రేవంత్‌రెడ్డిపై ఉన్న నమ్మకంతో ఈనెల 16 కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంతో పాటు ఈనెల 17న తుకు ్కగూడలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో 10లక్షల మందితో కనివిని ఎరుగని తీరులో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సభలో తెలంగాణా ప్రజలకు సోనియాగాంధీ 5 గ్యారెంటీ కార్డులు ప్రకటించనున్నట్లు తెలిపారు.ఇందుకుగాను కొడంగల్ నియోజకవర్గం నలు మూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కొడంగల్,దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,వెంకట్రావ్,జయక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెథోడిస్ట్ జిల్లా యూత్ అధ్యక్షుడిగా ప్రణయ్

**-జిల్లా అధికారి విజయ్‌రత్నం చేతుల మీదుగా ప్రమాణస్వీకారం**

**-మాజీ అధ్యక్షులు రాహుల్ కమిటీకి వీడ్కోలు**



**మొయినాబాద్, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త :** మొయినాబాద్ మెథోడిస్ట్ జిల్లా ఎం.వై.ఎఫ్ నూతన అధ్యక్షుడిగా కాడిగళ్ళ ప్రణేయ్ ఎన్నికయ్యారు, గత 7 సంవత్సరాలుగా మెథోడిస్ట్ జిల్లా యూత్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన బోడ రాహుల్ మరియు వారి కమిటి వట్టినాగులపల్లి చిరంజీవి, కర్రోళ్ల శ్రీకాంత్, నీరుడు స్వోమిత్, చేవెళ్ల ప్రభుచరణ్, లింగాల ప్రశాంత్, కర్రోళ్ల శ్రీధర్‌కు నూతనంగా ఎన్నికైన కమిటి ఆదివారం రాత్రి సన్మాణం చేసి వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా క్రీస్తు ఆరాధన పింటు ఆధ్వర్యంలో క్రీస్తును స్తుతీగీతాలతో ఆరాధించి, ఆట, పాటలతో దేవున్ని స్తుతించారు, అనంతరం నూతన కమిటిని ఉద్దేశించి జిల్లా అధికారి రెవ.విజయరత్నం మాట్లాడుతూ...తతయేసు క్రీస్తు కోసం సైనికుల్లా పనిచేయాలని, దేవుని మార్గంలో నడవడం అంటే, ఎంతో ఆశీర్వాదకరం అంటు, యవనస్తులు, యవన కాలంలో దేవుని గూర్చిన కాడిని మొయడం ఎంతో మోక్షమని, నాయకత్వన్ని పెంపొందించుటకు దేవుడు ఒక్కొక్కరికి అవకాశం కల్పించినప్పుడు దానిని సద్వినియోగం చేసుకోని మంచి ఉన్నత స్దాయికి ఎదుగాలన్నారు, నూతనంగా ఎన్నికైన జిల్లా యూత్ కమిటికి సన్మానించి ఆయన చేతులమీదుగా ప్రమాణస్వీకారం చేయించారు, గత కమిటిని అభినందించారు.నూతన కమిటి సోదర భావంతో మెలగాలని యూత్ కార్యాక్రమాలకు నా శాయ శక్తుల అండగా ఉంటానన్నారు, పాస్టర్.రెవ, జాన్.డి బెనోని మాట్లాడుతూ గత ఎం.వై.ఎఫ్ కమిటి క్రీస్తు గూర్చిన సువార్త కోరకు ఎన్నో అద్భుతమైన కార్యాక్రమాలు నిర్వహించారని, వాటిలో మమల్ని సలహదారులగా తీసుకోనే ఎంతో మంది మెథోడిస్ట్ యూత్‌ను ఏకం చేశారని, గత మెథోడిస్ట్ పూర్వవైభవాన్ని వెలికితీసారన్నారు, మెథోడిస్ట్ జిల్లా నూతన కమిటిగా ఎన్నికైన వారు అధ్యక్షుడు ప్రణేయ్, చిల్కూర్, వైస్ ప్రెసిడెంట్ నందు, కోల్లూర్, కార్యాదర్శి కిషోర్, మొయినాబాద్, ట్రెజరర్ దీపక్ నార్సింగ్ చర్చ్, డి.రాహుల్ తెల్లాపూర్ చర్చ్, బుద్వేల్ చర్చ్ ఎరిక్, కోల్లూర్ చర్చ్ నికిత, నితిష హైదార్షాగోట్ చర్చ్, ఈ కార్యాక్రమంలో దిలిప్, శ్రీధర్, ఆయా గ్రామాల మెథోడిస్ట్ సంఘాల నాయకులు పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

### యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**-కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి**



దరఖాస్తులను తీసుకుంటున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**మాడ్గుల,సెప్టెంబర్11,ప్రభాతవార్త:-** యువత అందివచ్చిన ప్రతి అవకాశాలను సద్వినియోగించుకుని ముందుకు సాగాలని ఐకత ఫౌండేషన్ చైర్మెన్,కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు.సోమవారం మాడ్గుల మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత విద్యా,వైద్యం,ఉపాధి కల్పనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.తన ఐక్యత ఫౌండేషన్ ద్వార యువతకు అనేక రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.కల్వకుర్తి నియోజక వర్గంలో ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఉద్దేశంతో ఉచితంగా లైసెన్స్‌లు అందించేందుకు శిబిరాలు ఏర్పటు చేసినట్లు అయన తెలిపారు.మండలంలోని లైసెన్స్ లేని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు రవికాంత్‌గౌడ్,అనిల్‌గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతిగౌడ్ నాయకులు సూదిని జైపాల్‌రెడ్డి,గజ్జ సత్యంగౌడ్,గౌని సురేష్ గౌడ్,గణేష్‌గౌడ్,రాంలాల్ నాయక్,సురేష్‌నాయక్, శ్రీను,శంకర్‌నాయక్, శివ గౌడ్,దేవేందర్‌గౌడ్,అన్నెపాక శేకర్,ప్రసాద్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

### గత ఏడాది లడ్డు కొనుగోలు మొత్తం చెల్లింపు



గత ఏడాది లడ్డు రూ.7,01,000లను అసోసియేషన్ అందజేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల పరిధిలోని మాలింగపురం గ్రామంలో శ్రీ వివేకానంద యూత్ అసోసియేషన్ వారి లడ్డు గత ఏడాది కాడిగారి రాజశేఖర్‌రెడ్డి రూ. 7,01,000కి కొనుగోలు చేశారు. ఈ మొత్తాన్ని సోమవారం అసోసియేషన్ ప్రతినిధులకు అందజేశారు. రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి అసోసియేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

### టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండించిన యువ నేత

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును టిడిపి యువ నాయకుడు మోయిన్ తీవ్రంగా ఖండించారు. అక్రమ కేసు పెట్టి అయినా సరే చంద్రబాబును ఇరికించాలని ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారని అన్నారు. స్కిల్ డెవలెప్‌మెంట్ కేసులో లేనిపోని ఆరోపణలు చేసి తన ఇగో, అహం చల్లబర్చుకోవడానికే సిఎం జగన్ ఇదంతా చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని భావించి ఇప్పుడు చంద్రబాబును అరెస్టు చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని అన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, జగన్‌కు సరైన పద్దతిలో బుద్ధిచెబుతారని అన్నారు.

## మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**శంషాబాద్ సెప్టెంబర్11,ప్రభాతవార్త :** మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు.శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలో గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు ఆందోళన నిర్వహించారు.బిల్ కలెక్టర్‌గా వాటర్ మ్యాన్‌గా పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ ఉద్యో గులుగా గుర్తించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ న్యాయమైన డిమాండ్‌లను సాధన కోసం ఆందోళనను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు

